

పోచమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

పోచమ్మ ఆలయంలో ఎమ్మెల్యే పూజలు

పటాన్‌చెరు, జూన్ 19: పోచమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలపై ఉండాలని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని బండ్లగూడ ఎస్సీ కాలనీలోని పోచమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మాట్లాడుతూ పోచమ్మ తల్లి అనుగ్రహంతో ఈ ఏడాది సమృద్ధిగా వర్షాలు కురవాలని ఆకాంక్షించారు. అనంతరం ఎమ్మెల్యేను గజమాలతో సత్కరించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మెట్టు కుమార్‌యాదవ్, మాజీ ఎంపీపీ యాదగిరియాదవ్, ఎస్సీ విజిలెన్స్ మానిటరింగ్ సభ్యుడు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ చంద్రశేఖర్

హత్నూర, జూన్ 19: విద్యార్థులు పౌష్టికాహారం తీసుకోవడంతోనే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అన్నారు. బుధవారం హత్నూర గిరిజన బాలికల వసతి గృహంలో సికిల్ సెల్ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సికిల్ సెల్ అనీమియా సోకితే విద్యార్థుల్లో రోగ నిరోధక శక్తి తగ్గి బలహీనంగా మారుతారని తెలిపారు. రక్తకనాలు తగ్గడం, రక్తహీనత, నీరసం వంటివి గుర్తిస్తే వెంటనే రక్త పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. విద్యార్థులు పరిశుభ్రత పాటించాలన్నారు. కార్యక్రమంలో డీఎంఅండ్‌హెచ్‌వో గాయత్రీదేవి, ప్రత్యేక అధికారి ఇందిర, డీటీడీవో ఫిరంగి, ఎంపీడీవో శంకర్, వసతిగృహ అధికారి భవాని పాల్గొన్నారు.

దశాబ్ది వనంలో సంబురాలు

చేర్యాల్‌లోని దశాబ్ది వనం ఎదుట కేక్ కట్ చేస్తున్న ఎంపీడీఓ శ్రీనివాస్

కంది, జూన్ 19: బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్వహించిన దశాబ్ది వేడుకల సందర్భంగా మండలంలోని చేర్యాల్ శివారులో పెద్ద సంఖ్యలో మొక్కలు నాటారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది వనం పేరుతో గతేడాది జూన్ 19న అధికారులు, ప్రజాప్రతినిధులు 60 రకాల 4 వేల మొక్కలు నాటారు. వనంలో నాటిన మొక్కలకు సంవత్సరం పూర్తి కావడంతో చేర్యాల్ పంచాయతీ కార్యదర్శి సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం కేక్ కట్ చేశారు. ఎంపీడీఓ శ్రీనివాస్, ఎంపీఓ మహేందర్‌రెడ్డి వనం ఎదుట కేక్ కట్ చేశారు. అనంతరం వనంలో ఎదిగిన మొక్కలు, పచ్చదనాన్ని చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. వేల సంఖ్యలో నాటిన మొక్కలను సంరక్షించిన సిబ్బందిని అభినందించారు. ఉద్యోగులు, సిబ్బందితో కలిసి మరిన్ని మొక్కలు నాటారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ వేణుగోపాల్, పంచాయతీ సిబ్బంది, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

రైతులు పంట వివరాలు తెలపాలి

న్యాల్‌కల్, జూన్ 19: మండలంలోని గ్రామాల్లో రైతులు సాగు చేసిన పంటల వివరాలను తెలపాలని మండల వ్యవసాయాధికారి లావణ్య అన్నారు. బుధవారం మండలంలోని హుస్సేల్లి, న్యాల్‌కల్ తదితర గ్రామాల్లో వ్యవసాయ విస్తరణ అధికారులు రైతుల పొలాలను పరిశీలించి పంటల సాగు వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు పంటల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తామన్నారు. పంటకాలం పూర్తయిన తర్వాత ప్రభుత్వం ఏర్పాటు చేసే కోనుగోలు కేంద్రాల్లో అమ్ముకునేందుకు అవకాశం లభిస్తుందన్నారు. మండలంలోని రైతులందరూ తప్పకుండా పంటల వివరాలను గ్రామాలకు వచ్చే వ్యవసాయ విస్తరణ అధికారులకు తెలుపాలని సూచించారు. వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

పత్తి సాగులో జాగ్రత్తలు తీసుకోవాలి

మనూరు, జూన్ 19: పత్తి సాగులో తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఏడీఏ నూతన్‌కుమార్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని బోరంచ గ్రామ శివారులో పత్తి పంటను పరిశీలించిన సందర్భంగా రైతులతో మాట్లాడారు. పంట పెట్టుబడి విషయంలో కాంప్లెక్స్ ఎరువులను పైపాటుగా పొలంలో వేయకూడదని, పంట సాగు చేసే సమయంలో మాత్రమే వేయాలన్నారు. అన్ని కంపెనీల డీఏపీ ఎరువులు ఒక్కటేనన్నారు. పొలంలో పదను ఉన్నప్పుడే యూరియా, పొటాష్‌లాంటి ఎరువులను వేయాలన్నారు. ఉదయం, సాయంత్రం మాత్రమే కలుపు మందులు పిచికారీ చేయాలన్నారు. తెగుళ్లు సోకినప్పుడు వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈఓ ప్రవీణ్, రైతులు యాదయ్య, వీరన్న పాల్గొన్నారు.

'రైతు నేస్తం'కు ఏర్పాట్లు

కోహీర్, జూన్19: రైతుల సమస్యల పరిష్కారానికి ప్రతి మంగళవారం నిర్వహించే రైతు నేస్తం కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని మండల వ్యవసాయాధికారి నవీన్‌కుమార్ తెలిపారు. బుధవారం కోహీర్ పట్టణంలోని రైతు వేదిక ఆవరణలో రైతు నేస్తం ప్రసార సంబంధిత వీడియో కాన్ఫరెన్స్ పరికరాలను బిగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటల సాగు, ఎరువులు, మందుల పిచికారీ తదితర అంశాలపై వ్యవసాయ శాస్త్రవేత్తలు, అభ్యుదయ రైతులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు వివరిస్తారన్నారు. ఆయనవెంట ఏఈవో శ్రీనివాస్, రైతులు ఉన్నారు

కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి

హత్నూర, జూన్ 19: శిఖం కబ్జాకు పాల్పడుతున్న వ్యక్తులపై చర్యలు తీసుకొని ప్రభుత్వ భూములను కాపాడాలని హత్నూర గ్రామస్తులు బుధవారం తహసీల్దార్ ఫర్హీన్‌షేక్‌కు వినతిపత్రం అందజేశారు. హత్నూర శివారులోని తాలించెరువు, అల్వాయి చెరువు, పెద్ద చెరువు శిఖం భూములను కొందరు ఆక్రమించుకుంటున్నారని ఆరోపించారు. కబ్జా చేసిన భూముల్లో పంటలు సాగు చేసిన ప్పుడు చెరువు నీటిని కిందకు వదులుతూ రైతులకు నష్టం చేకూరుస్తున్నారన్నారు. నీటి పారుదల శాఖ, రెవెన్యూ అధికారులు గుర్తించి సదరు వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో దుర్గేశ్వర్‌రెడ్డి, నరేందర్, ఆంజనేయులు, గడ్డమీది కృష్ణ, వెంకటేశంగౌడ్, శేఖర్, కృష్ణ పాల్గొన్నారు.

ఖాజీపల్లిలో కాలుష్యంపై ర్యాలీ

జిన్నారం, జూన్ 19: కాలుష్యంపై ఖాజీపల్లిలో బుధవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రముఖ న్యాయవాది, పర్యావరణవేత్త దండే రమాకాంత్ ఆధ్వర్యంలో మూడు వార్డుల్లో ర్యాలీ నిర్వహించి కాలుష్య సమస్యపై అవగాహన కల్పించారు. గ్రామానికి బస్సు సౌకర్యం కావాలని, తాగునీటి కోసం భగీరథ పనులు పూర్తి చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఆదివారం జాయింట్ యాక్షన్ కమిటీని ఏర్పాటు చేసి అదే రోజు కాలుష్యంతోపాటు గ్రామ సమస్యలను నమోదు చేసుకొని కలెక్టర్‌కు నివేదిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సురేశ్, కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీ

- సంగారెడ్డిలోని హోటల్లో విస్తుపోయే నిజాలు
- పాడైన ఆహారపదార్థాలు.. కుళ్లిన కూరగాయల వినియోగం
- అపరిశుభ్ర వాతావరణలో వంట

పాడైన ఆహార పదార్థాలను గుర్తిస్తున్న ఫుడ్ సేఫ్టీ అధికారులు

బావర్చీ హోటల్‌లో కుళ్లిన కూరగాయలు

సంగారెడ్డి కలెక్టరేట్, జూన్ 19: కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం ఫుడ్ సేఫ్టీ అధికారులు పట్టణంలోని పలు హోటళ్లు, బేకరీలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఫైన్ బావార్చి హోటల్, స్నాక్ కింగ్(కరాచీ బేకర్స్)లను ఫుడ్ ఇన్‌స్పెక్టర్ ధర్మేందర్ తనిఖీ చేసి నాసిరకం ఆహార పదార్థాలను గుర్తించారు. గడువు ముగిసిన ఆహార పదార్థాలను ప్రజలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిత్యం తనిఖీలు ఉంటాయని, వినియోగదారులకు నాణ్యమైన ఆహారం అందించాలన్నారు. ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్ యాక్ట్-2006 ప్రకారం నాణ్యతా ప్రమాణాలు పాటించని వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మల్లికార్జుననగర్‌లో పర్యటిస్తున్న కార్పొరేటర్ పుష్పానగేశ్

సమస్యలు పరిష్కరిస్తాం

రామచంద్రాపురం, జూన్ 19: మల్లికార్జున నగర్ కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని ఆర్సీపురం డివిజన్ కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పానగేశ్ అన్నారు. బుధవారం డివిజన్‌లోని కాలనీవాసుల వినతిమేరకు ఆమె పర్యటించారు. వర్షాలకు రోడ్లపై నీరు నిలుస్తుండడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని కాలనీవాసులు కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. ఆ ప్రాంతంలో వర్షపు నీరు నిలువకుండా పైప్‌లైన్ వేయిస్తామన్నారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు రఘురాంరెడ్డి, లక్ష్మారెడ్డి, విఠల్, సత్యనారాయణ, బాల్‌రెడ్డి, కృష్ణారెడ్డి, అరుణ్‌సింగ్, వెంకటేశ్వర్లు, నర్సింహారెడ్డి, వెంకటేశ్, శాంతిరాం పాల్గొన్నారు.

పట్టుదల ఉంటే అంగవైకల్యం అడ్డుకాదు

విద్యార్థులకు యూనిఫాంలు ఇస్తున్న సింధూఆదర్శ్‌రెడ్డి దంపతులు

రామచంద్రాపురం, జూన్ 19: ఏదైనా సాధించాలనే పట్టుదల ఉంటే అంగవైకల్యం అడ్డుకాదని భారతీనగర్ డివిజన్ కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి అన్నారు. బుధవారం భెల్ టౌన్‌షిప్‌లోని అభిలాష వొకేషనల్ సెంటర్ విద్యార్థులకు సొంత ఖర్చుతో తయారుచేయించిన యూనిఫామ్‌లను కార్పొరేటర్ దంపతులు అందజేశారు. కార్యక్రమంలో అభిలాష కేంద్రం అధ్యక్షురాలు, భెల్ ఈడీ సతీమణి శాంతిరాజ, ప్రిన్సిపాల్ సరస్వతి, సత్యవతి ఉన్నారు.

ఉపాధ్యాయ బదిలీలు ఆఫ్‌లైన్‌లో నిర్వహించాలి

హత్నూర, జూన్ 19: ఉపాధ్యాయ బదిలీలు, ప్రమోషన్లనను ఆఫ్‌లైన్‌లో చేపట్టాలని తెలంగాణ టీచర్స్ యూనియన్ జిల్లా నాయకుడు ఆకుల ప్రభాకర్ ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం చేపడుతున్న ఆన్‌లైన్ బదిలీలు, ప్రమోషన్లలో సాంకేతిక లోపం తలెత్తుతుండటంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. ఆన్‌లైన్ ప్రక్రియ వల్ల ఉపాధ్యాయులు మానసికంగా ఇబ్బందులు పడుతున్నారని, మాన్యువల్ పద్ధతిలో చేపట్టాలని కోరారు.

ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలి

రాయికోడ్, జూన్ 19: ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అధికారులు అన్నారు. బుధవారం మండల పరిధిలోని హస్నాబాద్ గ్రామ పంచాయతీ కార్యాలయలంలో ప్రజాపాలనలో దరఖాస్తులు చేసుకున్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను పొందేందుకు ప్రత్యేక క్యాంపు ఏర్పాటు చేశారు. కరెంట్ బిల్, గ్యాస్ సబ్సిడీకి సంబంధించిన విషయంలో 100 మంది లబ్ధిదారులు వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ హనుమంతు, మాజీ ఎంపీటీసీ విఠల్, మాజీ ఉప సర్పంచ్ జైపాల్, పంచాయతీ కార్యదర్శి పాండు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది జహీర్‌పాటిల్, అనిల్‌కుమార్ ఉన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

కంది, జూన్ 19: కంది కిసాన్‌సాగర్ చెరువులో గుర్తు తెలియని వ్యక్తి మృత దేహం లభ్యమైన ఘటన బుధవారం సాయంత్రం చోటుచేసుకుంది. స్థానికుల ఫిర్యాదు మేరకు పోలీసులు మృతదేహాన్ని బయటకు తీయించారు. మృతుడి వివరాలు తెలియకపోవడంతో మృతదేహాన్ని సంగారెడ్డి ప్రభుత్వ దవాఖానకు తరలించారు. దర్యాప్తు చేస్తున్నామని, ఎవరైనా వ్యక్తిని గుర్తిస్తే సమాచారమివ్వాలన్నారు.

నేడు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ

న్యాల్‌కల్, జూన్ 19: పిల్లల్లో నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయనున్నట్లు మండల కేంద్రమైన న్యాల్‌కల్, మిర్జాపూర్(బి) గ్రామాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు అమృత్‌రాజ్, నృపేన్‌చక్రవర్తి తెలిపారు. బుధవారం ఆయా ఆరోగ్య కేంద్రాల్లో వైద్య సిబ్బంది, అంగన్‌వాటీ టీచర్లు, ఆశావర్కర్లతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నులిపురుగుల నివారణ చర్యలో భాగంగా గురువారం మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాలతో పాటు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో చదివే విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేయాలన్నారు. ఆయా పాఠశాలలు, కళాశాల్లోని 1-19 సంవత్సరాలలోపు పిల్లలకు తప్పకుండా మాత్రలను వేయాలన్నారు. వారందరికీ మధ్యాహ్నం భోజనం చేసిన తర్వాత ఆల్బెండజోల్ మాత్రలను వేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వైద్య సిబ్బంది శ్యామల, మల్లికార్జున్, ఏఎన్ఎంలు, తదితరులు పాల్గొన్నారు.

టీఎస్ఐఐసీ భూమిని పరిశీలించిన ఆర్డీవో

రికార్డులను పరిశీలిస్తున్న అధికారులు

జిన్నారం, జూన్ 19: మంగంపేట గ్రామ శివారులోని సర్వేనంబర్ 55లో ఆజాద్ ఇంజినీరింగ్ పరిశ్రమకు కేటాయించిన 18.20 ఎకరాల భూమిని ఆర్డీవో వసంతకుమారి టీఎస్ఐఐసీ అధికారులతో కలిసి బుధవారం పరిశీలించారు. ఇదే సర్వేనంబర్‌లో డంప్‌యార్డు కోసం 2019లో రెవెన్యూ అధికారులు ఎకరం స్థలాన్ని కేటాయించారని, ఎస్ఆర్ఈజీఎస్ నిధులు రూ.2 లక్షలతో డంప్‌యార్డు నిర్మించామని గ్రామస్తులు ఆర్డీవోకు తెలిపారు. కాగా, ఎకరం స్థలంతోపాటు డంప్‌యార్డును ఆజాద్ ఇంజినీరింగ్ పరిశ్రమ తమ ఆధీనంలోకి తీసుకుందని గ్రామస్తులు చెప్పారు. దీనిపై జిన్నారం పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చేస్తామన్నారు. టీఎస్ఐఐసీ జోనల్ మేనేజర్ అనురాధ, తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే చర్యలు

చెత్త వేసిన వారికి కౌన్సెలింగ్ ఇస్తున్న శానిటరీ ఇన్‌స్పెక్టర్ వినోద్‌కుమార్

బొల్లారం, జూన్ 19: ఖాళీ స్థలాలు, బహిరంగ ప్రదేశాల్లో నిబంధనలకు విరుద్ధంగా చెత్త వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని శానిటరీ ఇన్‌స్పెక్టర్ వినోద్‌కుమార్ హెచ్చరించారు. బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని వినాయక్‌నగర్ కాలనీలో పలువురు స్థానికులు బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తున్నారని వచ్చిన ఫిర్యాదులపై కమిషనర్ మంగతాయారు ఆదేశాల మేరకు కాలనీలో పర్యటించారు. చెత్త వేసిన వారికి కౌన్సెలింగ్ ఇచ్చారు. స్వచ్ఛ మున్సిపాలిటీకి ప్రతిఒక్కరూ సహకరించాలని కోరారు.

కార్యకర్తలకు బీఆర్ఎస్ భరోసా

బీఆర్ఎస్ సభ్యత్వ బీమా చెక్కును అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

నారాయణఖేడ్, జూన్ 19: బీఆర్ఎస్ కార్యకర్తల కుటుంబాలకు సభ్యత్వ బీమా భరోసాగా నిలుస్తున్నదని మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి అన్నారు. నారాయణఖేడ్ మండలం పోతన్‌పల్లి(ఆర్) గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త నీరుడి సాయిలు ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందడంతో సభ్యత్వ బీమా కింద రూ.2 లక్షల చెక్కును ఆయన భార్య నాగమణికి అందజేశారు. అలాగే రైతుబీమా పోచర్‌ను అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పరమేశ్, నాయకులు రవీందర్‌నాయక్, నర్సింహులు, సాయిరెడ్డి, గోపాల్‌రెడ్డి, కృష్ణారెడ్డి, శంకర్, అంజయ్య పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాల కూల్చివేత

కాశ్ నారాయణ జేసీబీతో అక్రమ నిర్మాణాలను కూల్చేశారు. తరుచూ అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారిపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

జిన్నారం, జూన్ 19: ఖాజీపల్లి పంచాయతీ పరిధిలోని సర్వేనంబర్ 181 ప్రభుత్వ భూమిలో రాత్రికి రాత్రి నిర్మించిన అక్రమ నిర్మాణాలను రెవెన్యూ అధికారులు బుధవారం కూల్చేశారు. ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నట్లు గ్రామస్తుల నుంచి వచ్చిన ఫిర్యాదుల మేరకు తహసీల్దార్ భిక్షపతి ఆదేశాలతో ఆర్ఐ జయప్ర

రాహుల్‌గాంధీతో కాంగ్రెస్‌కు పూర్వవైభవం

రాహుల్‌గాంధీ జన్మదినం సందర్భంగా కేక్ కట్‌చేస్తున్న మంత్రి కొండా సురేఖ

పటాన్‌చెరు/బొల్లారంచ జూన్ 19: రాహుల్‌గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్‌కు పూర్వవైభవం వస్తుందని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. బుధవారం కాంగ్రెస్ పటాన్‌చెరు పట్టణ అధ్యక్షుడు, ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు కొల్కూరి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో పటాన్‌చెరు ప్రభుత్వ దవాఖాన ఎదురుగా ఏర్పాటు చేసిన రాహూల్‌గాంధీ జన్మదిన వేడుకలకు కొండా సురేఖ హాజరై పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేశారు. రాహుల్‌గాంధీ పుట్టినరోజున జన్మించిన చిన్నారికి కాంగ్రెస్ నాయకుడు నీలం మధు ముదిరాజ్ రూ.10 వేలు అందజేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్ శ్రేణులు ప్రజాసేవలో ముందుండాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నియోజక వర్గ ఇన్‌చార్జి కాట శ్రీనివాస్‌గౌడ్, కౌన్సిలర్లు, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్‌రెడ్డి, అన్వర్‌పటేల్, మున్సిపల్ అధ్యక్షుడు శశిధర్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

అందోల్‌లో..

అందోల్, జూన్ 19: కాంగ్రెస్ జాతీయ నాయకుడు రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలను జోగిపేటలోని పార్టీ కార్యాలయంలో మున్సిపల్ కౌన్సిలర్ సత్యనారాయణ(చిట్టిబాబు) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వెంకటేశం, కౌన్సిలర్లు రేఖాప్రవీణ్, రంగ సురేశ్, నాగరాజు, దుర్గేశ్, కోఆప్షన్ సభ్యుడు శ్రీకాంత్, నాయకులు లక్ష్మణ్, గోరే అలీ, మధు, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ సురేశ్‌షెట్కార్

పేదల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

జహీరాబాద్ ఎంపీ సురేశ్‌షెట్కార్

నాగల్‌గిద్ద, జూన్ 19: ప్రభుత్వం అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలతో లబ్ధి చేకూర్చుతున్నదని జహీరాబాద్ ఎంపీ సురేశ్‌షెట్కార్ అన్నారు. బుధవారం ఎంపీపీ మోతిబాయి అధ్యక్షన నిర్వహించిన సర్వ సభ్య సమావేశానికి హాజరై మాట్లాడారు. ప్రభుత్వం ఆరు గ్యారెంటీతోపాటు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు. మంజిరా నీటితో తాగు, సాగు నీటి కష్టాలు తీరుస్తామన్నారు. మండలంలో జూనియర్ కాలేజీతో పాటు సంక్షేమ వసతి గృహం ఎర్పాటు చేసేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు. అధికారుల పని తీరుపై పలువురు సభ్యులు ఆయన దృష్టికి తీసుకెళ్లగా, అధికారులు ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకొచ్చేలా వ్యవహరించవద్దని సూచించారు. తహసీల్దార్ షభినాభి అవినీతికి పాల్పడుతున్నారని ఉట్‌పల్లికి చెందిన రైతు ఆవేదన వ్యక్తం చేశారు. పలు గ్రామాలు, తండాల్లో నీటి ఎద్దడితో ప్రజలు అవస్థలు పడుతున్నారని, విద్యుత్ తీగలు ఇండ్లపై వేలాడుతూ ప్రమాదకరంగా మారాయని పలువురు సభ దృష్టికి తెచ్చారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎంపీ ఆదేశించారు. ఎంపీటీసీ, ఎంపీపీ, జడ్పీటీసీల పదవీ కాలం ముగియడంతో వారిని ఘనంగా సన్మానించారు. ఎంపీగా విజయం సాధించి మొదటి సారి మండలానికి రావడంతో కాంగ్రెస్ నాయకులు ఎంపీని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ రాజూరా థోడ్, ఎంపీడీవో రాజశేఖర్ పాల్గొన్నారు.

27న క్రీడా పాఠశాలల ఎంపికలు

సంగారెడ్డి కలెక్టరేట్, జూన్ 19: తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికారక సంస్థ హైదరాబాద్ స్పోర్ట్స్ స్కూల్ హకీంపేట, ఆర్ఎస్ఎస్ కరీంనగర్, ఆర్ఎస్ఎస్ ఆదిలాబాద్‌లో నాలుగో తరగతి ప్రవేశాల కోసం బాల బాలికలను ఎంపిక చేయనున్నట్లు జిల్లా క్రీడలు, యువజన సంక్షేమ శాఖ అధికారి రాంచందర్ రావు బుధవారం ప్రకటనలో తెలిపారు. జిల్లా స్థాయిలో ఈ నెల 27న ఉదయం 9 గంటలకు సంగారెడ్డిలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్టేడియంలో ఎంపిక ప్రక్రియ ఉంటుందన్నారు. విద్యార్థుల వయస్సు 2015 సెప్టెంబర్ 1 నుంచి 2016 ఆగస్టు 31 మధ్యలో జన్మించి ఉండాలన్నారు. జిల్లా స్థాయిలో ఎంపికైన 20 మంది బాలురు, 20 మంది బాలికలకు హకీంపేటలోని క్రీడా పాఠశాలలో జూలై 10, 11 తేదీల్లో రాష్ట్ర స్థాయి ఎంపిక ఉంటుందన్నారు. చదువుతున్న పాఠశాల నుంచి ధ్రువపత్రం, పంచాయతీ, మున్సిపల్, తహసీల్దార్ నుంచి పుట్టిన ధ్రువపత్రం, ఆధార్‌కార్డ్, పాస్ ఫొటోలు 5, 3వ తరగతి ప్రోగ్రెస్ రిపోర్ట్, కుల ధ్రువీకరణ పత్రం తీసుకొని రావాలని సూచించారు. వైద్య పరీక్షల్లో నెగ్గిన విద్యార్థులకు 9 శారీరక సమర్థ అంశాల్లో ఎంపిక పోటీలు ఉంటాయన్నారు. ఎత్తు, బరువు, 30 మీటర్ల ఫ్లైయింగ్ స్టార్ట్, స్టాండింగ్ బ్రాడ్ జంప్, 800 మీటర్ల పరుగు, మెడిసిన్ బాల్‌త్రో, వర్టికల్ జంప్, ఫ్లెక్సిబిలిటీ టెస్ట్, షటిల్ రన్ పోటీలు బాల బాలికలకు వేర్వేరుగా నిర్వహిస్తామన్నారు. ఎక్కువ పాయింట్లు సాధించిన విద్యార్థులకు ఆయా క్రీడా పాఠశాలలో సీట్లను కేటాయిస్తారని తెలిపారు. వివరాలకు 08455-274344, 9000491112లపై సంప్రదించాలన్నారు.

విద్యుత్ అంతరాయంపై రసాభస

సమస్యలు తెలుపుతున్న సభ్యులు

సిర్గాపూర్, జూన్ 19: చినుకు పడితే కరెంట్ పోతున్నదని మండల సభలో సభ్యులు అధికారులను నిలదీశారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ జార మహిపాల్‌రెడ్డి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి హాజరయ్యారు. వాసర్ సబ్‌స్టేషన్ పరిధిలోని వంగ్దాల్, పాట్‌పల్లి, గర్డగాం, చీమల్‌పాడ్, సంగం తదితర గ్రామాల్లో కరెంటు సమస్య తీవ్రంగా ఉన్నదని సభ్యులు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. దీనిపై ఎమ్మెల్యే మాట్లాడుతూ లైన్‌మెన్‌లపై చర్యలకు ఉన్నతాధికారులకు నివేదించాలని మండల ఏఈ సుప్రజను ఆదేశించారు. ఏఈ వోలు పంటల వివరాలు నమోదు చేయాలన్నారు. మండల పాలకవర్గ సభ్యులకు చివరి సమావేశం కావడంతో ఎమ్మెల్యే సభ్యులను సన్మానించారు. వైస్ ఎంపీపీ ప్రయాగమాధవరావు, ఎంపీడీవో మల్సూర్‌నాయక్, తహసీల్దార్ ఉమాశంకర్, ఎంఈవో శంకర్, ఏఈ శ్రీకాంత్, మండల ఏవో శశాంక్ ఉన్నారు.

గురుకులంలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే

స్థానిక ఎస్టీ గురుకుల పాఠశాల, కళాశాలలో బుధవారం హరితహారం నిర్వహించారు. ఈజీఎస్ అధికారులు తెచ్చిన వివిధ రకాల మొక్కలను నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి, ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, ప్రిన్సిపాల్ శ్యామలాదేవి నాటి నీళ్లు పోశారు. ఎంపీడీవో మల్సూర్‌నాయక్, ఎంఈవో శంకర్, ఏపీవో బస్వరాజ్, టీఏలు వెంకట్‌రెడ్డి, కృష్ణ, రమేశ్, ఈసీ ఎక్బాల్, పంచాయతీ కార్యదర్శి నవీన్‌రెడ్డి, అధ్యాపకులు వినయశీల, విజయ తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీని తనిఖీ చేసిన ఎమ్మెల్యే

మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాజరు రిజిస్టర్‌ను పరిశీలించి గైర్హాజరైన సిబ్బందిపై మండిపడ్డారు.

విద్యార్థినికి గోల్డ్ మెడల్

విద్యార్థిని అభినందిస్తున్న అధ్యాపకులు

చౌటకూర్, జూన్ 19: బెంగళూర్‌లో నిర్వహించిన ఖేలో